713) లలిత

ప|| అతడే పరబ్రహ్మం అతడే లోకనాయకుడు | అతనికంటే మరి అధికులు లేరయ్యా ||

చ|| కమలవాసిని లక్ష్మికి కలదా యెవ్వరికైనా? | కమలనాభునికి ఒక్కనికే కాక |
కమలజుడైన బ్రహ్మ కలడా యెవ్వని నాభి- | నమర వంద్యుడు మాహరికే కాక ||

చ|| అందరునుండెడి భూమి అన్యులకు కలదా | అందపు గోవిందునికే ఆలాయగాక |
చెందిన శ్రీభాగీరథి శ్రీపాదాల గలదా | మంధరధరుడైన మాధవునికే(కి) గాక ||

చ|| నిచ్చలు అభయమిచ్చే నేరుపు యెందుగలదా | అచ్చుగా నారాయణునియందే గాక |
రచ్చల శరణాగతరక్షణమెందు గలదా | తచ్చిన శ్రీవేంకటాద్రిదైవానికేగాక ||